తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్.

శాశ్వత లోక్ అదాలత్

(PERMANENT LOK ADALAT).

ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించిన వివాదాలకు సత్వర న్యాయం

1. శాశ్వత లోక్ అదాలత్ అంటే ఏమిటి?

శాశ్వత లోక్ అదాలత్ అనేది న్యాయ సేవాధికార సంస్థల చట్టం, 1987లోని సెక్షన్ 22-B ప్రకారం ఏర్పాటు చేయబడిన శాశ్వత వేదిక. ప్రజా ప్రయోజన సేవలకు (Public Utility Services) సంబంధించిన వివాదాలను మొదట రాజీ ప్రక్రియ ద్వారా పరిష్కరించడానికి, అవసరమైన సందర్భాలలో చట్టప్రకారం విచారణ జరిపి తీర్పు ఇవ్వడానికి ఇది ఏర్పాటు చేయబడింది.

2. ప్రజా ప్రయోజన సేవలు (Public Utility Services) అంటే ఏమిటి?

క్రింది సేవలు ప్రజా ప్రయోజన సేవల పరిధిలోకి వస్తాయి:

- ప్రయాణికులు లేదా వస్తువుల రవాణాకు సంబంధించిన విమాన, రోడ్డు మరియు జల రవాణా సేవలు.
- పోస్టల్, టెలిగ్రాఫ్ మరియు టెలిఫోన్ సేవలు.
- ప్రజలకు విద్యుత్, వెలుగు లేదా నీటి సరఫరా చేసే సేవలు.
- ప్రజా పారిశుద్ధ్యం మరియు పరిశుభ్రతకు సంబంధించిన సేవలు.
- ఆసుపత్రులు మరియు వైద్యశాలల సేవలు.
- బీమా సేవలు.
- బ్యాంకింగ్ మరియు ఇతర ఆర్థిక సంస్థల సేవలు.
- జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (NREGS).
- విద్య మరియు విద్యా సంస్థలకు సంబంధించిన సేవలు.
- గృహ నిర్మాణం మరియు రియల్ ఎస్టేట్ సేవలు.
- కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ప్రయోజన సేవలుగా నోటిపై చేసిన ఇతర సేవలు.

3. శాశ్వత లోక్ అదాలత్ నిర్మాణం.

శాశ్వత లోక్ అదాలత్‌లో క్రింది సభ్యులు ఉంటారు:

- **ఛైర్మన్:** జిల్లా న్యాయమూర్తిగా లేదా అదనపు జిల్లా న్యాయమూర్తిగా పనిచేసిన లేదా అంతకంటే ఉన్నత న్యాయ పదవిని నిర్వహించిన వ్యక్తి.
- **ఇద్దరు సభ్యులు:** ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించిన తగిన అనుభవం మరియు పరిజ్ఞానం కలిగిన ఇద్దరు వ్యక్తులు.

4. అధికార పరిధి (Jurisdiction)

- ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించిన వివాదాలను శాశ్వత లోక్ అదాలత్ విచారిస్తుంది.
- వివాదానికి సంబంధించిన మొత్తం విలువ చట్టప్రకారం నిర్దేశించిన ₹1 కోటి పరిమితికి మించకూడదు.
- సాధారణ న్యాయస్థానాన్ని ఆశ్రయించకముందే శాశ్వత లోక్ అదాలత్‌ను సంప్రదించవచ్చు.
- ఒక వివాదానికి సంబంధించి శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించిన తరువాత, అదే వివాదంపై సంబంధిత పక్షాలు ఇతర న్యాయస్థానాల అధికార పరిధిని ఆశ్రయించడానికి వీలుండదు.
- చట్టప్రకారం రాజీకి వీలులేని నేరాలకు సంబంధించిన విషయాలపై శాశ్వత లోక్ అదాలత్‌కు అధికార పరిధి ఉండదు.

5. కేసుల పరిష్కార విధానం (Procedure)

- వివాదం న్యాయస్థానానికి వెళ్లకముందే సంబంధిత పక్షాలు శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించవచ్చు.
- శాశ్వత లోక్ అదాలత్‌లో కేసుల పరిష్కారానికి ఎటువంటి కోర్టు ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు.
- మొదట ఇరుపక్షాల మధ్య రాజీ కుదిర్చేందుకు శాశ్వత లోక్ అదాలత్ ప్రయత్నిస్తుంది.
- రాజీ కుదరని పక్షంలో, చట్టంలోని నిబంధనలకు లోబడి వివాదంలోని అంశాల ఆధారంగా నిర్ణయం తీసుకుంటుంది.
- సహజ న్యాయ సూత్రాలు, నిష్పాక్షికత, న్యాయబద్ధత మరియు సమానత్వ సూత్రాల ఆధారంగా విచారణ జరుగుతుంది.

6. అవార్డు స్వభావం (Nature of Award)

- శాశ్వత లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు (తీర్పు) అంతిమమైనది. ఇరుపక్షాలపై బంధనకరమైనది
- మరియు ఇరు పక్షాలూ దానిని తప్పనిసరిగా పాటించాలి.
- ఆ అవార్డు సివిల్ కోర్టు డిక్రీతో సమానమైనదిగా పరిగణించబడుతుంది.
- అటువంటి అవార్డుపై అప్పీల్ చేసుకునే అవకాశం ఉండదు.

7. శాశ్వత లోక్ అదాలత్ వల్ల ప్రయోజనాలు

- త్వరితగతిన మరియు తక్కువ ఖర్చుతో న్యాయం పొందవచ్చు.
- సుదీర్ఘమైన కోర్టు విచారణలను నివారించవచ్చు.
- పరస్పర అవగాహనతో వివాదాలను పరిష్కరించుకోవచ్చు.
- సరళమైన మరియు సౌకర్యవంతమైన విధానంలో కేసుల పరిష్కారం.
- సామాన్య ప్రజలకు న్యాయం అందుబాటులోకి వస్తుంది.

లక్ష్యం:

- ప్రజా ప్రయోజన సేవలకు సంబంధించిన వివాదాలలో ప్రజలకు త్వరితగతిన, తక్కువ ఖర్చుతో మరియు సమర్థవంతమైన న్యాయాన్ని అందించడం శాశ్వత లోక్ అదాలత్ యొక్క ప్రధాన లక్ష్యం.

శాశ్వత లోక్ అదాలత్‌ను ఆశ్రయించండి
– సత్వర న్యాయాన్ని పొందండి!